# ప్రజాజ్యోతి

## కరీంనగర్

### రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

సోమవారం 24 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:09




## మున్నూరు కాపు సత్రంలో అదనపు గదులను ప్రారంభించిన విప్

**వేములవాడ,ఆగస్ట్,23:ప్రజాజ్యోతి.**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రంలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు..

మిగతా 2 లో

# బెల్ట్‌షాపులకు బెల్టు పడేదెప్పుడు ?



- అధికారుల నిఘా కరువు.. గ్రామాల్లో యథేచ్ఛగా మద్యం విక్రయాలు,
- నిషేధం ప్రకటనలకే పరిమితం.. మహిళల్లో పెరుగుతున్న ఆగ్రహం,
- అధికారులు నిరంతర తనిఖీలు చేపట్టి, బెల్ట్ షాపులను నియంత్రించాలని కోరుతున్న స్థానికులు,

**ఎండపల్లి, ఆగస్టు 23, ప్రజా జ్యోతి,**

మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్‌షాపుల జోరు కొనసాగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెల్ట్‌షాపులను అరికడతామని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రకటిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితుల్లో పెద్దగా మార్పు కనిపించడం లేదని మండలంలోని కొన్ని గ్రామాల్లో గ్రామస్తులు ముఖ్యంగా మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 2 లో






# నేడు మంథనిలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

**మంథని, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):**

మంథని లో మహా ఘట్టం ప్రారంభమవుతుంది. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కోసం ఉదయం అల్పాహారం అందించేందుకు హరికృష్ణ ఫౌండేషన్ ముందుకు వచ్చింది. అధునాతన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా ఏకంగా రెండు జిల్లాలు 19 మండలాల్లోని 40 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందనుంది పెద్దపల్లి జిల్లా మంథని మార్కెట్ యార్డ్ లో సువిశాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన కిచెన్ షెడ్ ద్వారా ఇప్పటికే ట్రైలర్ గా విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ పంపిణీ చేసిన సంస్థ ప్రతినిధులు సోమవారం అధికారికంగా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దీంతో పెద్దపల్లి జిల్లాలోని 14 మండలాలు మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్, ఓదెల, జూలపల్లి, ఎలిగేడు, ధర్మారం, రామగుండం, అంతర్గాం, పాలకుర్తి, కాల్వ శ్రీరాంపూర్, కమాన్‌పూర్, రామగిరి, ముత్తారం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గం పరిధిలోని కాటారం, మహదేవపూర్, మల్హర్‌రావు, మహాముత్తారం, పలిమెల 5 మండలాల్లోని విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. 694 ప్రభుత్వ పాఠశాలలు, 17 జూనియర్ కళాశాలల్లోని 40,052 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రోజు ఉదయం అల్పాహారం, పాలు అందించనున్నారు.

నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ న్యూట్రిషన్ వారి సూచనలతో రూపొందించిన మెనూ ప్రకారం రోజువారీగా అందించే అల్పాహారం.

- సోమవారం: ఇడ్లీ, సాంబార్ – మంగళవారం: పూరీ, ఆలూ కుర్మా
- బుధవారం: దోశ, చట్నీ – గురువారం: ఉప్మా, చట్నీ
- శుక్రవారం: మిల్లెట్ (చిరుధాన్యాల) ఇడ్లీ, సాంబార్ – శనివారం: బోండా, చట్నీ
- ప్రతిరోజు పాలు

**సెంట్రలైజ్డ్ కిచెన్ & సదుపాయాలు**

- స్థలం విస్తీర్ణం: మంథని అగ్రికల్చరల్ మార్కెట్ యార్డ్‌లో తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన 8,000 చదరపు అడుగుల షెడ్.
- ప్రత్యేకతలు: అధునాతన (స్టేట్ ఆఫ్ ద ఆర్ట్) సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్, మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్, ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలపై దృష్టి సారించే ఫుడ్ ల్యాబ్.

**యంత్రాల సామర్థ్యం:**

- ఆటోమేటెడ్ స్టీమర్లు: గంటకు 5,400 ఇడ్లీలు
- ఆటోమేటిక్ దోశ మెషీన్: గంటకు 2,000 దోశలు
- ఆటోమేటిక్ పూరీ మెషీన్: గంటకు 3,000 పూరీలు
- సాంబార్ & కూరల పాత్రలు: 2 గంటల్లో 5,000 మంది విద్యార్థులకు సరిపడా సాంబార్, కూరలు సిద్ధం చేయగలవు.
- రైస్ కుకింగ్ పరికరాలు: 15 నిమిషాల్లో 1,000 మందికి సరిపడా అన్నం రెడీ అవుతుంది.
- ఇతర యూనిట్లు: ఆటోమేటిక్ వెజిటబుల్ వాషింగ్ & కటింగ్, మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్, ఆర్ ఓ వాటర్ ప్లాంట్, బాయిలర్ ప్లాంట్, సెంట్రల్ గ్యాస్ బ్యాంక్, వ్యర్థ నీటి శుద్ధి ప్లాంట్ (ఈటిపీ), వ్యర్థాల నుండి బయోగ్యాస్ తయారు చేసే వ్యవస్థ.

**- సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సిసిఎల్) స్పాన్సర్‌షిప్:**

- తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) నిధుల ద్వారా ఈ కిచెన్ నిర్మాణానికి ఎస్ సిసిఎల్ ఆర్థిక సహాయం అందించింది.
- ముఖ్య అతిథిగా సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- ముఖ్య అతిథి & ప్రభువులు (హెచ్ కె ఎంఎఫ్ సి) ప్రతినిధులు) ప్రెసిడెంట్, & రీజినల్ ప్రెసిడెంట్, ది అక్షయ పాత్ర ఫౌండేషన్ (టీజీ& ఏపి) హిస్ గ్రేస్ సత్య గౌర చంద్ర దాస స్వామీజీ, సారంగి కృష్ణ దాస ప్రభుజీ లు ప్రారంభిస్తారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఏర్పాట్లను సైతం పరిశీలించారు.

# బెల్ట్‌షాపులకు బెల్టు పడేదెప్పుడు ?

మొదటిపేజీ తరువాయి

నిషేధం ప్రకటించిన కొద్దిరోజులకే కొన్ని ప్రాంతాల్లో తిరిగి మద్యం విక్రయాలు,ప్రారంభమవుతున్నాయని ఆరోపిస్తున్నారు.

**అనధికార విక్రయ కేంద్రాలు**

అధికారిక మద్యం దుకాణాలకు అనుబంధంగా అనధికారిక విక్రయ కేంద్రాలు ఏర్పడుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని ఇళ్ల వద్ద, కిరాణా దుకాణాల పరిసరాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు మద్యం అందుబాటులో ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. దీంతో మద్యం వినియోగం పెరుగుతోందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




**కుటుంబాలపై ఆర్థిక భారం**

రోజువారీ కూలీ పనులు చేసుకునే కుటుంబాలపై బెల్ట్‌షాపుల ప్రభావం తీవ్రంగా ఉంటోందని మహిళలు అంటున్నారు. సంపాదించిన డబ్బులో కొంత భాగం మద్యానికి ఖర్చవుతుండటంతో పిల్లల చదువులు, ఇంటి ఖర్చులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. మద్యం మత్తులో కుటుంబ కలహాలు, గొడవలు పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు.

**ప్రకటనలు కాదు.. చర్యలు కావాలి**

కొన్ని గ్రామాల్లో బెల్ట్‌షాపులను అరికడతామని సర్పంచులు ప్రకటించినా, ఆ నిర్ణయాలు ఆచరణలో కనిపించడం లేదని గ్రామస్థులు అంటున్నారు. కొన్నిచోట్ల కొద్దిరోజులు విక్రయాలు నిలిచిపోయినా తిరిగి,ప్రారంభమవుతున్నాయని ,దీంతో బెల్ట్‌షాపుల నిషేధం కేవలం ప్రకటనలకే పరిమితమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**నిరంతర నిఘా అవసరం**

అక్రమంగా మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, బెల్ట్‌షాపులపై వస్తున్న ఆరోపణలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని , ఒక్కసారి దాడులు నిర్వహించి వదిలేయకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, గ్రామీణ కుటుంబాలపై పడుతున్న సామాజిక, ఆర్థిక ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుని బెల్ట్‌షాపుల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు,

# మున్నూరు కాపు సత్రంలో అదనపు గదులను ప్రారంభించిన విప్

మొదటిపేజీ తరువాయి

వారు మాట్లాడుతూ ఆదనపు గదుల నిర్మాణానికి దాతలు, కుల పెద్దలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.. రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపు కుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.అదనపు గదుల నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు..





# సింగపూర్ పర్యటనకు రచ్చపల్లి ఉపాధ్యాయుడు ఎంపిక




**ధర్మారం, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 'ఎక్స్‌ప్లోరర్ విజిట్' కార్యక్రమం ద్వారా సింగపూర్ పర్యటనకు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రచ్చపల్లి ఎంపీపీఎస్ ఉపాధ్యాయుడు శ్రీ సముద్రాల వంశీ మోహనాచార్యులు ఎంపికయ్యారు.కార్యక్రమం తొలి విడతలో భాగంగా సింగపూర్ పర్యటనకు రాష్ట్రవ్యాప్తంగా 29 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేయగా,విద్యాశాఖ కార్యదర్శి నవీన్ నికోలస్ వారి జాబితాను విడుదల చేశారు. గ్లోబల్ బోధనా పద్ధతులను అధ్యయనం చేసేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రాత పరీక్ష, డెమో క్లాస్,ఇంటర్వ్యూ నిర్వహించి అర్హులను ఎంపిక చేశారు.ఈ ఎంపికలో పెద్దపల్లి జిల్లా నుంచి ఏకైక సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ధర్మారం మండలం రచ్చపల్లి ఎంపీపీఎస్ ఉపాధ్యాయుడు శ్రీ సముద్రాల వంశీ మోహనాచార్యులు ఎంపిక కావడం విశేషం. రచ్చపల్లి పాఠశాలలో అనేక వినూత్న విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన ఉపాధ్యాయుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారు.సెప్టెంబర్ 12 నుంచి 19వ తేదీ వరకు ఎనిమిది రోజుల పాటు జరిగే పర్యటనలో సింగపూర్ విద్యా విధానాలు,ఆధునిక బోధనా పద్ధతులు,విద్యార్థుల అభ్యసన విధానాలపై ఉపాధ్యాయులు అధ్యయనం చేయనున్నారు.అనంతరం అక్కడ నేర్చుకున్న నూతన విధానాలను తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసేందుకు కృషి చేయనున్నారు.వంశీ మోహనాచార్యుల ఎంపికపై మండల ఉపాధ్యాయులు, రచ్చపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, వద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## జాతీయస్థాయి కళాకారుడికి డప్పు నృత్య కళా పురస్కారం

**సుల్తానాబాద్: ఆగస్టు 23(ప్రజా జ్యోతి)**

ప్రపంచ జానపద కళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖనిలోని కృషి కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో భూపతిపూర్ గ్రామానికి చెందిన డప్పు కళా బృందం సభ్యుడు, జాతీయస్థాయి కళాకారుడు కనకం శంకరయ్యకు డప్పు నృత్య కళా పురస్కారం అందజేశారు. అకాడమీ సభ్యులు కనకం రమణయ్య, కాశిపాక రాజమౌళి తదితరులు శంకరయ్యను శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా బృంద సభ్యులు అకాడమీ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కవంపల్లి వెంకటస్వామి, జంగం ఆంజనేయులు, వడ్లూరి శ్రీనివాస్, రాయల రాములు, రాయల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## కొండా.దేవయ్య ఆధ్వర్యంలో మున్నూరు కాపు సత్రం లో శివకళ్యాణం

**వేములవాడ,ఆగస్టు,23:ప్రజాజ్యోతి.**



వేములవాడ పట్టణం లోని శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు సత్రం అదనపు గదులుప్రారంభ ఉత్సహం సందర్బంగా మొదటశివ కళ్యాణం జరిగింది.సత్రం వ్యవస్థాపకులు కొండా. దేవయ్య పాలుగొని పూజలు చేశారు. ఈ సందర్భముగా దేవయ్య మాట్లాడుచూ మున్నూరు కాపు ల కొరకు గత 18సంవత్సరలక్రితంఒకయజ్ఞం లాగ మొదలు పెట్టిన కార్యక్రమం 4 సంవత్సరం తరువాత ప్రారంభించుకొని, 14సంవత్సరలు గా కులం కు సేవచేయడం అదృష్టం గా భావించి నేడు దాతలు సహాయసహకారాలతో అదనం గదులు నిర్మాణం చేసుకొని మన మున్నూరు కాపు ముద్దు బిడ్డా మన ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది. శ్రీనివాస్ చే ప్రారంభించుకోవడం మన కులం కు గర్వం గా బావిస్తున్నాను. కుల బంధవులు గతం నుండి ఎలా సహాయసహకారం లు అందించారో అదేవిదంగా ఎప్పుడు తోడుగా నిలిచి ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో, కూరగాయల. కొమురయ్య, చిలుక. రమేశ్, బొందిల.మహేష్,పొంచెట్టి.శంకర్,ఇప్పపూల.అజయ్,మారం. కు మార్, బొప్ప. బిక్షపతి, గోలి. తిరుపతి, సారా. శ్రీనివాస్, చింతపంటి. లక్ష్మిరాజం, సాసాల.రాజారామ్,వెలిచాల. మల్లేశం, సోమినేని. బాలు, బొప్ప. శ్రీనివాస్, కుల బంధవులు, మహిళా మణులు తదితరులు పాలుగోన్నారు.

# జర్నలిస్టు కాలనీకి మౌలిక సదుపాయాలు త్వరలో కల్పిస్తాం

### - ప్రజా పాలన ప్రభుత్వంలో జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటాం

### - మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ,ఆగస్ట్,23:ప్రజా జ్యోతి.**



జర్నలిస్టు కాలనీలో మౌలిక సదుపాయాలను త్వరలోనే కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. ఆదివారం మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆరో వార్డు కౌన్సిలర్ కాస శ్రీనివాసులతో కలిసి నాంపల్లి శివారులోని జర్నలిస్టు కాలనీని వారు సందర్శించారు.వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో, నాంపల్లి శివారులో 391 సర్వే నంబర్‌లో ప్రభుత్వం జర్నలిస్టులకు నివేశన స్థలాలను కేటాయించిన విషయం తెలిసిందే. గత మూడేళ్లుగా పలువురు జర్నలిస్టులు కాలనీలో ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్నారు. అయితే విద్యుత్, డ్రైనేజీ, తాగునీరు,రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి జర్నలిస్టులు తీసుకెళ్లారు.స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జర్నలిస్టు కాలనీని సందర్శించి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్‌ను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కాలనీని సందర్శించిన పుల్కం రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టుల కాలనీలో అవసరమైన మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆరో వార్డు కౌన్సిలర్ కాస శ్రీనివాసులు మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఎఖఔజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం జర్నలిస్టులకు నివేశన స్థలాలను కేటాయించిందని, ప్రస్తుత ప్రభుత్వం కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు.అనంతరం కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ కాస శ్రీనివాసులను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాపల్లి శ్రీనివాస్ శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జర్నలిస్టు కాలనీకి చెందిన పలువురు విలేకరులు పాల్గొన్నారు.

# పోతుగల్‌లో శ్రీ సీతారామచంద్ర స్వామివారికి రూ.5 లక్షల విలువైన వెండి కానుకలు

**ముస్తాబాద్, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):**

పోతుగల్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి, శివకేశవ ఆలయంలో స్వామివారికి భక్తులు రూ.5 లక్షల విలువైన వెండి కానుకలను ఘనంగా సమర్పించారు.బాలయ్య గారి తన్నీరు భారతీయ రాజేశ్వరరావు, వారి కుమారుడు ప్రసాద్ రావు, సరిత దంపతులు స్వామివారి సేవలో భాగస్వాములై సుమారు 2 కేజీల బరువు కలిగిన వెండి తీర్థ పాత్రలు, మంగళహారతి వెండి సెట్‌ను ఆలయ అర్చకులకు అందజేశారు. భక్తిశ్రద్ధలతో స్వామివారికి వెండి కానుకలు సమర్పించి ఆలయ సేవలో తమ వంతు భాగస్వామ్యాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా పోతుగల్ గ్రామ సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్ దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారికి భక్తిశ్రద్ధలతో కానుకలు సమర్పించిన దాతల కుటుంబంపై శ్రీ సీతారామచంద్ర స్వామివారి, ఆంజనేయ స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. దాతల కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సకల ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని దాతల కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.









జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

23 Aug 2026 - Page 7

## కుళ్ళిపోయి దుర్వాసనతో శునకం

- పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు

**తిమ్మాపూర్,ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామ పంచాయతీ పరిధి లోని ఒ ప్రవేటు ఇంజనీరింగ్ కాలేజీకి ఎదురుగ గత మూడు రోజుల క్రితం శునకం మృతి చెందగా గ్రామపంచాయతీ సిబ్బంది కి తెలిపినప్పటికీ పట్టించుకోక పోవడంతో కుళ్ళిన శునకం దుర్వాసనతో ఆ దారిలో వెళ్ళేటువంటి విద్యార్థులు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి వెంటనే తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన గ్రామ పంచాయతీ అధికారులు

**తిమ్మాపూర్, ఆగస్టు 23(ప్రజాజ్యోతి) :-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలో ఇంజనీరింగ్ కళాశాల కు ఎదురుగ శునకం చనిపోయి కుళ్ళిపోగా ప్రజాజ్యోతి పేపర్ లొ శనివారం నాటివార్తలొ ప్రచురించగా స్పందించిన గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి ఆదివారం ఉదయం శూనకాన్ని తొలగించారు.ఈ సందర్భంగా ప్రజలు గ్రామ పంచాయతీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాజ్యోతి పేపర్ ప్రజల పక్షాన సమస్యలు తేలియజేస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

# సంస్కృత భాష పరిఢవిల్లాలి.. భారత సంస్కృతి వర్ధిల్లాలి

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 23( ప్రజాజ్యోతి )**

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు సంస్కృత భాషకు ప్రాచుర్యం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డా. చిట్టన్నోజు రాజనర్సయ్యాచార్యులు అన్నారు. భారత సంస్కృతిని ప్రపంచ దేశాలు సైతం అనుసరిస్తున్నాయని, మన సంస్కృతికి మూలధారమైన సంస్కృత భాష విశిష్టతను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ బాలికల కళాశాల ఆధ్వర్యంలో సంస్కృత భాష విశిష్టత, భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో విద్యార్థులతో కలిసి శోభాయాత్ర నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మహీపాల్ రెడ్డి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కళాశాల విద్యార్థులు పురవీధుల గుండా ర్యాలీగా కొనసాగారు.సంస్కృత శిక్షా.. సంస్కృతి రక్షా", "భారతదేశం వర్ధిల్లాలి.. సంస్కృత భాష పరిఢవిల్లాలి" అంటూ నినాదాలు చేస్తూ ఫ్లకార్డులను ప్రదర్శించారు. సంస్కృత భాష ప్రాధాన్యతను, భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్ర విజయవంతంగా సాగింది. కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాళు కాంతాల రాంరెడ్డి, వరప్రసాద్, సంతోష్ రెడ్డి, హరికృష్ణతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# మిలాద్-ఉన్-నబీ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

## - హాజరైన బిఆర్ఎస్ నేత చిరుమల్ల రాకేష్

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 23 ప్రజా జ్యోతి:**

మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్స్‌లో పెద్దపల్లి మర్కజీ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది కూడా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ (టీఎస్‌టీఎస్) మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని అభినందించారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో పెద్దపల్లి మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు డి. రఫీయుల్లాఖాన్, కార్యదర్శి సయ్యద్ సల్హాఉద్దీన్, కౌన్సిలర్లు అష్రాఫ్, అబ్బా ఖాన్, సయ్యద్ మస్రత్, డా. అజీజ్, బాబు, కన్నె శివ, ఫణిందర్, కె. అశోక్, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి గృహప్రవేశానికి 'వెలిచాల' కానుక

**కరీంనగర్ రూరల్,ఆగస్టు 23 (ప్రజాజ్యోతి )**

ఇందిరమ్మ ఇల్లు పూర్తిచేసుకుని గృహప్రవేశం చేసుకునే కుటుంబాలకు తనవంతు సహాయంగా ఇండక్షన్ స్టవ్ లేదా బోళ్ళ సెట్ అందజేస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని చామనపల్లి గ్రామం నుంచి ప్రారంభించారు.చామనపల్లిలో పల్లె జగదీష్‌శిరీష దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన రాజేందర్‌రావు వారికి ఇండక్షన్ స్టవ్, బోళ్ళ సెట్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు.అనంతరం పద్మశాలీ, గౌడ సంఘాల సన్మాన కార్యక్రమాల్లో పాల్గొని సంఘ భవనాల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఇరుకుల్లలో విజయలక్ష్మిరామ్‌రెడ్డి దంపతుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసి, నెలలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ నాయకులు, సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఉచిత మెడికల్ క్యాంపును సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ,ఆగస్ట్,23:ప్రజాజ్యోతి.**



వేములవాడ మున్సిపల్ పరిధిలో బిగ్ టీవీ, సీ.ఎం.ఆర్ హాస్పిటల్ సంయుక్తంగా నాగుల విష్ణు ప్రసాద్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపు ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందర్శించారు..ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. అదే సమయంలో ప్రైవేట్ ఆస్పత్రులు కూడా సామాజిక బాధ్యతతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉచిత మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు వైద్య పరీక్షలు, అవసరమైన సలహాలు అందించడం అభినందనీయమన్నారు.బిగ్ టీవీ కేవలం వార్తా ప్రసారాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతగా ప్రజలకు సేవలందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఇప్పటికే సుమారు 740కి పైగా మెగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్న బిగ్ టీవీ యాజమాన్యాన్ని అభినందించారు.ఇలాంటి హెల్త్ క్యాంపుల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని ముందుగానే తెలుసుకునే అవకాశం ఉంటుందని, అనారోగ్య సమస్యలు గుర్తించిన వారికి తదుపరి వైద్య చికిత్సకు మార్గదర్శనం లభిస్తుందని పేర్కొన్నారు. సీ.ఎం.ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అవసరమైన వారికి వైద్య సహకారం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు.పేద ప్రజలకు వైద్యపరమైన ఇబ్బందులు ఎదురైనప్పుడు ప్రభుత్వం తరపున సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసీల ద్వారా సహాయం అందిస్తున్నామని తెలిపారు. అలాగే నిమ్స్‌లో వైద్య సదుపాయాలను పెంపొందించడంతో పాటు టిమ్స్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద గతంలో ఉన్న రూ.2 లక్షల పరిమితిని రూ.10 లక్షలకు పెంచి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.బిగ్ టీవీ, సీ.ఎం.ఆర్ హాస్పిటల్ సంయుక్తంగా వేములవాడలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సదుపాయాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ ఆస్పత్రులు సామాజిక బాధ్యతతో చేపట్టే కార్యక్రమాలు పేదలకు మరింత ఉపయోగపడతాయని అన్నారు.

## లక్ష్మీ నగర్ హౌస్ ఓనర్స్ అధ్యక్షులుగా ఎర్రోజు వేణుగోపాల్

### - లక్ష్మీ నగర్ హౌస్ ఓనర్స్ అసోసియేషన్

### నూతన కమిటీ ఎన్నిక

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 23 ప్రజా జ్యోతి:**

పట్టణంలోని లక్ష్మీ నగర్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎర్రోజు వేణుగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గుర్రాల వీరేశం, కోశాధికారిగా గున్నాల శ్రీహరి, గౌరవాధ్యక్షులుగా ఎం శంకర్, గౌరవ సలహాదారులుగా కర్నాటి రవి కుమార్, ఉపాధ్యక్షులుగా కొమ్ము కరుణాకర్, పోగుల విజయ్ కుమార్, సహాయ కార్యదర్శులుగా చొప్పరి నర్సయ్య, గసికంటి కుమారస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆషాడం తిరుపతి, కొలేటి సంపత్, కార్యవర్గ సభ్యులుగా మెరుగు సంతోషం, లక్కెపురం సత్యనారాయణ, పాముకుంట్ల ప్రభాకర్ రెడ్డి, వి.తిరుమల్ రావు, నూనె మల్లేష్,కారుపాకల రామస్వామి, నీలం అంజయ్య, నీలారపు రాజన్న, సింగరవేని కనుకయ్య, తీగల రాజయ్య, బొడ్డుపల్లి లక్ష్మయ్య, బొల్లం సతీష్, రాజమౌళి, కుమారస్వామి, ఎస్. రవి కుమార్, ఎం.రాములు, జంగ సత్యనారాయణ రెడ్డి,మహ్మద్ తాజ్ లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు, కమిటీ సభ్యులందరిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా మర్రి రవికుమార్‌కు డాక్టరేట్

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి )**



సామాజిక సేవకుడిగా, జర్నలిస్టుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేదలు, అభాగ్యులకు అండగా నిలుస్తున్న కరీంనగర్ శ్రీరాంనగర్ కాలానికి చెందిన మర్రి రవికుమార్‌కు అరుదైన గౌరవం దక్కింది.ఆయన సేవలను గుర్తించి హైదరాబాద్‌కు చెందిన తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్, తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థలు గౌరవ డాక్టరేట్ అవార్డు-2026ను అందజేశాయి.హైదరాబాద్‌లోని సిటీ పార్క్ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేదలకు వైద్య సహాయం,అన్నదానం, రక్తదానం,అనాథాశ్రమాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ లాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారు.రవికుమార్ సేవలను గుర్తించిన జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ బంగారు నంది అవార్డు-2023న రవీంద్రభారతిలో ప్రదానం చేశారు.ఈ సందర్భంగా డా. మర్రి రవికుమార్ మాట్లాడుతూ డాక్టరేట్ రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ గౌరవం తనపై మరింత బాధ్యతలను పెంచిందన్నారు. తన తల్లిదండ్రులు స్ఫూర్తితో నిరుపేదలు,అభాగ్యులకు సేవ చేయాలనే భావన నాలో కలిగిందనితెలిపారు.మర్రి రవికుమార్ కు డాక్టరేట్ లభించడంపై శ్రీరాంనగర్ కాలనీ వాసులు ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, జర్నలిస్టు మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరివేసుకుని ఆత్మహత్య

**గంభీరావుపేట ఆగస్ట 23 (ప్రజా జ్యోతి):**



గంభీరావుపేట మండలం ముస్తాఫానగర్ గ్రామానికి చెందిన చిలుక లింగం (50)అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు మృతునికి ఇద్దరు పిల్లలు కూతురు, కుమారుడు కాగా కూతురు వివాహానికి అప్పలతో పాటు కుమరుడు సైతం పని లేక తిరగడంతో, చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనస్థాపానికి గురై ఆదివారం సాయంత్ర గ్రామ శివారులోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మ చేసుకున్నట్లుగా తెలిపారు. మృతుని భార్య దేవవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు ధర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై సిహెచ్. శ్రీకాంత్ తెలిపారు.

# విలాసాగర్ అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా సహకరించాలి



**జమ్మికుంట, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):**

విలాసాగర్ గ్రామం మండలంలోని చివరి ప్రాంతంలో ఉండటంతో అభివృద్ధి విషయంలో పలు సమస్యలను ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారంతో పాటు శివాలయ నిర్మాణం, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి కోసం సుమారు నెల రోజుల క్రితం గ్రామస్తులంతా ఏకమై హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబును కలిసి వినతిపత్రం అందజేశామని పేర్కొన్నారు.గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ప్రస్తుతం కూడా గ్రామస్తులంతా కలిసి మరోసారి ప్రణవ్ బాబును కలిసి గ్రామ సమస్యలను వివరించినట్లు తెలిపారు. తమ విజ్ఞప్తిపై ఆయన సానుకూలంగా స్పందించి, గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులకు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారని గ్రామస్తులు పేర్కొన్నారు.అయితే గ్రామ అభివృద్ధి కోసం తాము చేస్తున్న ప్రయత్నాలను రాజకీయ కోణంలో చూస్తూ కొంతమంది బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు గ్రామంపై, గ్రామస్తులపై తప్పుడు ప్రచారం చేయడం, అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేయడం సరికాదని వారు అన్నారు.రాజకీయాలు వేరు.. గ్రామ అభివృద్ధి వేరు అని స్పష్టం చేసిన గ్రామస్తులు, గ్రామ అభివృద్ధికి చేతనైన ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సహకరించలేని వారు కనీసం తప్పుడు ప్రచారాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.విలాసాగర్ గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తులంతా ఐక్యంగా నిలబడి, తమ సమస్యల పరిష్కారం కోసం సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు.

---

# రిజర్వేషన్లను ప్రశ్నించే ముందు అసమానతలను ప్రశ్నించాలి

## - మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొంగరి శంకర్ మాదిగ



**జమ్మికుంట, ఆగస్టు 23 ( ప్రజాజ్యోతి ):**

రిజర్వేషన్లను ప్రశ్నించే ముందు దేశంలో కొనసాగుతున్న కుల వివక్ష, సామాజిక అసమానతలను ప్రశ్నించాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొంగరి శంకర్ మాదిగ అన్నారు. ఆదివారం జమ్మికుంటలో నిర్వహించిన జిల్లా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఇటీవల జరిగిన రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనలను ఆయన ఖండించారు. రిజర్వేషన్లు ఎవరి దయతో వచ్చినవి కావని, రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. కుల వివక్ష పూర్తిగా తొలగకముందే రిజర్వేషన్లు తొలగించాలనే డిమాండ్ చేయడం సామాజిక న్యాయాన్ని తిరస్కరించడమేనన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు సంఘటితంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. దళితుల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులు, సబ్సిడీ రుణాలు, పెండింగ్ దరఖాస్తులు, యువతకు కల్పించిన ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం పూర్తి వివరాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని కోరారు.రిజర్వేషన్ల పరిరక్షణతో పాటు దళితుల హక్కులు, ఆత్మగౌరవం, ఆర్థిక సాధికారత కోసం తమ సంస్థ నిరంతరం పోరాడుతుందని శంకర్ మాదిగ స్పష్టం చేశారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రేణికుంట్ల కుమారస్వామి మాదిగ, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్ మాదిగ, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి దొడ్డే రాజేందర్ ప్రసాద్ మాదిగ, మోతె స్వామి మాదిగ, కొలుగురి విజయ్ కుమార్ మాదిగ, స్వామిదాస్ మాదిగ, దొడ్డే రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

---

# జమ్మికుంటలో అరుదైన హైడాటిడ్ సిస్ట్ శస్త్రచికిత్స విజయవంతం

## ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ మహిపాల్ ఆధ్వర్యంలో ఆపరేషన్

**జమ్మికుంట,ఆగస్టు23 (ప్రజాజ్యోతి):**

జమ్మికుంటలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అరుదైన, క్లిష్టమైన హైడాటిడ్ సిస్ట్ శస్త్రచికిత్సను జనరల్ సర్జన్ డాక్టర్ మహిపాల్ విజయవంతంగా నిర్వహించారు. సిరిసేడు గ్రామానికి చెందిన 70 ఏళ్ల రైతుకు గతంలో కాలేయంలో హైడాటిడ్ సిస్ట్‌లకు శస్త్రచికిత్స జరగగా.. ప్రస్తుతం కాలేయంతో పాటు పొత్తికడుపులోని పెరిటోనియం ప్రాంతానికి వ్యాధి విస్తరించింది.దాదాపు 8 ఆసుపత్రుల్లో చికిత్సకు నిరాకరణ ఎదురైన అనంతరం కుటుంబ సభ్యులు జమ్మికుంట ఆదిత్య ఆసుపత్రిని ఆశ్రయించారు. పరీక్షల్లో కాలేయంలో సుమారు 12 హైడాటిడ్ సిస్ట్‌లు ఉన్నట్లు గుర్తించారు. పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ఎక్స్‌ప్లోరేటరీ లాపరోటమీ ద్వారా శస్త్రచికిత్స చేపట్టారు. కాలేయం, పొత్తికడుపులోని సిస్ట్‌లను జాగ్రత్తగా తొలగించి, వ్యాధి ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా ప్రత్యేక ద్రావణాన్ని వినియోగించారు.శస్త్రచికిత్స విజయవంతం కావడంతో రోగి కుటుంబ సభ్యులు డాక్టర్ మహిపాల్, ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా క్లిష్టమైన శస్త్రచికిత్సలను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.







# డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీకి రంగం సిద్ధం

- నెరవేరనున్న పేదోళ్ల సొంతింటి కళ.

**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 23 ప్రజా జ్యోతి**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పాండవుల గుట్ట సమీపంలో. ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఉద్దేశంతో గత టిఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి సుమారు 13 సంవత్సరాల క్రితం 250 ఇండ్లను నిర్మించింది. మండల వ్యాప్తంగా 150 మంది ని లబ్ధిదారులను ఎంపిక చేశారు. దినితో చుట్టు ప్రక్కల గ్రామాల వారిని ఎంపిక చేయడంతో. జీవనోపాధి ఎట్లా అనే దానిపై చుట్టుప్రక్కల గ్రామాల వారు రావడానికి ఇష్టపడలేదు .అయినప్పటికీ కనీస వసతులైన. విద్యుత్ .నీరు. మూత్రశాలలు. మరుగుదొడ్లు. పూర్తి కాకపోవడంతో ఎంపికను నిలిపివేశారు. ఏండ్లు గడిచిన పంపిణీకి సిద్ధం చేయకపోవడంతో. ఈ ఇండ్లను పంపిణీ చేస్తారా. ఎందుకు నిర్మించినట్లు అని గత టిఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు వచ్చాయి. ఇండ్లు లేని పేదల కల నెరవేరది అంటూ నిరాశకు లోనయ్యారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని. డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీకి రంగం సిద్ధం చేసింది .లబ్ధిదారుల ఎంపిక కొరకు దరఖాస్తులు స్వీకరించడంతో. పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుతుందని వారి మొకాల్లో ఆనందం చిగురిస్తుంది . ఎట్లాగైనా నాకు సొంతిల్లు వస్తుందని పలువురు ఇల్లు లేని పేదలు ఆనందం విలపుచ్చుతున్నారు.ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని డబుల్ బెడ్ రూమ్ లను. వెంటనే పంపిణీ చేయాలని. ఇండ్లు లేని పేదలు . పలు రాజకీయ పార్టీల నాయకులు .తదితరులు కోరుతున్నారు.



# భక్తాంజనేయ స్వామి ప్రతిష్ఠలో ప్రజాప్రతినిధులు

**సుల్తానాబాద్: ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)**

మండలంలోని కాట్నపల్లి గ్రామంలో భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల మధ్య స్వామివారి విగ్రహ ప్రతిష్ఠను నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, అల్లిపూర్ సర్పంచ్ కోదాటి సాయికిరణ్, నీరుకుల్ల సర్పంచ్ కాంపల్లి సతీష్, గట్టెపల్లి సర్పంచ్ గుండేటి దేవేందర్, తదితరులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకుడు ఆనందరావు కాట్నపల్లి సర్పంచ్ ఓగుల పూజా రాజేందర్ ప్రజాప్రతినిధులు, నాయకులను ఘనంగా సన్మానించారు. గ్రామంలో భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# శ్రీ బద్ది పోచమ్మ ఆలయంలో క్యూలైన్ భక్తులకు శాశ్వత షెడ్డు నిర్మాణం

**వేములవాడ,ఆగస్టు,23:ప్రజాజ్యోతి.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ శ్రీ బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల సౌకర్యార్థం క్యూలైన్ సీసీ రోడ్డుపై శాశ్వత షెడ్డు నిర్మాణం పూర్తయింది. ఆలయ కార్యనిర్వహణాధికారి రమాదేవి ఆదేశాల మేరకు ఇంజినీరింగ్ విభాగం ఈఈ రాజేష్, డీఈఓ నవీన్ పర్యవేక్షణలో గత మూడు రోజులుగా చేపట్టిన ఈ పనులు పూర్తయినట్లు ఆలయ ప్రజాసంబంధాల అధికారి పెరుక.శ్రీనివాస్ తెలిపారు. ఆలయానికి వచ్చే మహిళలు, ఇతర భక్తులు ఎండ, వర్షాల వల్ల ఇబ్బందులు పడకుండా దర్శనానికి వెళ్లేందుకు ఈ ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు.





# భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణరావు

**సుల్తానాబాద్ ఆగస్టు 23(ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయంలో నవగ్రహ శివ పంచాయతన సహిత భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంతో కాట్నపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# కవ్వంపల్లి మహా కుటుంబం ఆత్మీయ సమ్మేళనం

- ముఖ్య అతిథిగా హాజరైన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**కరీంనగర్ టౌన్,ఆగస్టు 23:(ప్రజాజ్యోతి )**

కవ్వంపల్లి వంశానికి చెందిన కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సుమారు 40 గ్రామాలు, తెలంగాణలోని పలు జిల్లాలతో పాటు మహారాష్ట్రలో స్థిరపడిన కవ్వంపల్లి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరై ఆత్మీయంగా కలుసుకున్నారు.
ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించారు. వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ తమ మూలాలు, కుటుంబ బంధాలు ఒక్కటేననే భావనతో ఈ సమ్మేళనం నిర్వహించినట్లు తెలిపారు.విశిష్టత హాజరైన డాక్టర్ సంపత్ ఎండి మాట్లాడుతూకుటుంబ సభ్యులు పరస్పరం పరిచయాలు పెంచుకుని, విద్య, ఉద్యోగం, ఉపాధి తదితర అంశాల్లో ఒకరికొకరు సహకరించుకోవాలని తెలిపారు అనంతరం నిర్వాహకులు కోఆర్డినేటర్ కవ్వంపల్లిభూమేష్ మాట్లాడుతూ ఉన్నతమైన స్థానాల్లో వివిధ రంగాల్లో రాణించిన వాళ్ళు కింద స్థాయిలో ఉన్న వారికి సహాయం చేస్తూ భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని, వంశ చరిత్ర, కుటుంబ బంధాలను పరిచయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.కార్యక్రమంలో కవ్వంపల్లి భూమేష్ (కో-ఆర్డినేటర్), కనుక రాజు, మల్లేశం,వేణు కుమార్, సంపత్, శేఖర్ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ నవదుర్గ సేవ సమితి నూతన కమిటీ ఎన్నిక

**రాయికల్, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)**

శ్రీ నవదుర్గ సేవ సమితి 25వ ( సిల్వర్ జూబ్లీ) ఉత్సవ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ నవదుర్గ సేవ సమితి అధ్యక్షుడుగా శ్రీరాములు సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా గొల్లవత్తిని కృష్ణభరత్, ప్రధాన కార్యదర్శి భూర్ల గోపి, కోశాధికారి మోర చైతన్య, ప్రచార కార్యదర్శి మ్యాకల భాను సంయుక్త కార్యదర్శులుగా జోపువార్ మధు,మానాల రాము, సంయుక్త కోశాధికారులు అనుమల్ల సాయికృష్ణ,గట్టు నవీన్, సంయుక్త ప్రచార కార్యదర్శులు,ఆకు నర్సయ్య,రేగొండ వంశీకృష్ణ,నరంశెట్టి మనోజ్,కట్టెకొల రాజుకుమార్,సుంటిగికర్ భరత్,వాసం ఫణిదర్,సిరిపురం రవి,సంగ రాము,వాసం అరుణ్,తోట అన్వేష్,రాడం ధనుంజజయ్, గౌరవ సలహాదారులు గట్టు వినయ్,ముంజ సుజిత్,మాచర్ల మారుతి,బొమ్మకంటి నవీన్,ఎలిగేటి ఆనంద్,సాంబార్ శ్రీధర్,సాంబార్ రంజిత్,రాచకొండ సురేష్,అంకం శ్రీకర్ లు మరియు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ ఈ సంవత్సరం సిల్వర్ జూబ్లీ కావున 25 వ సంవత్సర నవరాత్రులలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాలు అన్నీ కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలని నూతన కమిటీ నిర్ణయించింది.



# విశ్వ హిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సమావేశం

**మంథని, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):**

విశ్వ హిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం మంథని లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ కళ్యాణమండపం లో నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతం, హిందూ ధర్మ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలపై కార్యవర్గ సభ్యులతో చర్చించారు. జిల్లాలోని అన్ని మండలాలు, ప్రఖండాలు, గ్రామ స్థాయిలో సంస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజల్లో ధార్మిక, సామాజిక చైతన్యం పెంపొందించే విధంగా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం, సహకార్యదర్శి అడిగొప్పుల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ గుప్తా, మంథని ప్రకండ అధ్యక్షులు రావుల సతీష్, ఉపాధ్యక్షులు బోట్ల ఆంజనేయులు, మాదాడి నరేందర్ రెడ్డి, సత్సంగ్ ప్రముఖ్ కొమురవెల్లి హరిష్ గుప్తా, సహ కార్యదర్శిలు గుండా శ్రీనివాస్, కజ్జం శ్యామ్, మందిర్మత్ ప్రముక రాజమౌళి గౌడ్. గోరక్ష ప్రముఖ్ నూక శ్రీనివాస్, ప్రచార ప్రముక తూర్పటి రాము, సభ్యులు గాజుల సురేష్, మండల శివ, బండారి ప్రసాద్, కొమురవెల్లి తిరుపతి, సిల్వేరి రవీందర్, నిమ్మతి శ్రీనివాస్, వడ్లకొండ శ్రావణ్, మాచిడి శ్రీధర్, మాతృశక్తి మంథని సంయోజక రావికంటి రేణుకా, సహ సంయోజక కొత్త పుష్పలత, తోట సునీత, రాచర్ల తిరుమల కుక్కడపు రాధా, దుర్గావాహిని జిల్లా సంయోజక తిరుమల, భజరంగదల్ అన్ని ప్రకండ. కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విశాల్‌కు అండగా.. విశ్వశాంతి కుటుంబం

## - పాఠశాల యాజమాన్యం, పూర్వ విద్యార్థులు, విద్యార్థుల సాయం

**రాయికల్,ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)**

కూలీ పనికి వెళ్లిన ఓ యువకుడిపై ప్రమాదవశాత్తు గోడ కూలి పడటంతో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఘటన రాయికల్‌లో చోటుచేసుకుంది. పట్టణంలోని ఒడ్డెర కాలనీకి చెందిన శామిల్, రాధ దంపతుల ఏకైక కుమారుడు తేళ్ల విశాల్ గత ఏడాది విశ్వశాంతి పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశాడు. దినసరి కూలీ అయిన తండ్రికి తోడుగా విశాల్ కూడా పనులకు వెళ్తుండేవాడు. గత సోమవారం పనిలో ఉండగా ప్రమాదవశాత్తు గోడ విశాల్‌పై కూలిపడటంతో తలకు తీవ్ర గాయమైంది. వెంటనే అతడిని కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్సకు సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న విశ్వశాంతి పాఠశాల యాజమాన్యం మానవతా దృక్పథంతో స్పందించింది. పాఠశాల నిర్వాహకులు మచ్చ గంగాధర్, లలిత, విశాల్ వైద్య ఖర్చుల కోసం రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. అలాగే 2000-01 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.12 వేలు, ప్రస్తుత విద్యా సంవత్సరంలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు రూ.10 వేలు సేకరించి పాఠశాల యాజమాన్యం సమక్షంలో విశాల్ కుటుంబ సభ్యులకు అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన విశాల్ తల్లిదండ్రులు కూలీ పనులతోనే జీవనం సాగిస్తున్నారు. భారీ వైద్య ఖర్చులు వారికి పెనుభారంగా మారడంతో కాలనీవాసులు సైతం విశాల్ చికిత్స కోసం విరాళాలు సేకరిస్తూ అండగా నిలుస్తున్నారు. విశాల్ వైద్య చికిత్సకు దాతలు, మానవతా హృదయాలు స్పందించి ఆర్థిక సహాయం అందించాలని పాఠశాల యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. సహాయం చేయదలచిన వారు: 8008192221 నంబర్‌కు ఫోన్‌పే ద్వారా ఆర్థిక సహాయం అందించవచ్చు.

# మున్నూరు కాపు నాయకులకు కొండదేవయ్య ఘనసన్మానం

**వేములవాడ, ఆగస్టు 23, ప్రజాజ్యోతి:**

వేములవాడపట్టణంలోనిమున్నూరుకాపుసత్రంలోఅదనపుగదులప్రారంభోత్సవంఅనంతరంమున్నూరుకాపునాయకులను సత్రం అధ్యక్షుడు కొండదేవయ్య ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కొండ దేవయ్య మాట్లాడుతూ మున్నూరు కాపుసామాజికముగా ఆర్థికంగా విద్యా పరంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కులంఅభి వృద్ధికిఅండగాఉంటూ ,ప్రతి విషయంలో సహకరిస్తున్న నాయకులను సన్మానించు కోవడం ఆనందంగా ఉందన్నారు. కులం అభ్యున్నతికి నాయకులు, యువత కలిసి కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.. ఈకార్యక్రమంలో నామాల. పోశెట్టి, చిలుక. రమేశ్, ఇప్పపూల. అజయ్, పొంచేట్టి. శంకర్, బొప్ప. భిక్షపతి, సారా. శ్రీనివాస్,కోయినేని. బాలయ్య,గోలి. తిరుపతి,సోయినేని. రాజు,వంగల. రమేష్,బొందిల. మహేష్,బీ. సీసంఘం,కార్యదర్శిపొలాస. నరేందర్,మారం. కుమార్,వెలిచాల. మల్లేశం,శెట్టిపల్లి. నరేష్,సోమినేని. బాలు, బొప్పశ్రీనివాస్,తదితరులను సన్మానించారు.



# ఎండపల్లి ఆర్.ఎం.పి , పి ఎం పి సంఘం అధ్యక్షుడిగా మల్లేష్‌గౌడ్, 24 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం

**ఎండపల్లి, ఆగస్ట్ 23, ప్రజా జ్యోతి**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల ఆర్ ఎం పి పి ఎం పి అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గొల్లపెల్లి మల్లేష్‌గౌడ్ ఎన్నికయ్యారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద జిల్లా అసోసియేషన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఈ ఎన్నికలో మొత్తం 50 ఓట్లు పోలవగా..మల్లేష్‌గౌడ్‌కు 37, నస్పూరి మల్లేష్‌కు 13 ఓట్లు వచ్చాయి. దీంతో మల్లేష్‌గౌడ్ 24 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా గాజుల విజయ్, కోశాధికారిగా దాసరి భీమయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ,సంఘానికి సొంత భవనం నిర్మించేందుకు స్థలం సమకూర్చి, భవన నిర్మాణానికి కృషి చేస్తానని,,ఆర్ఎంపీ పీఎంపీ ల ఐక్యతకు పాటుపడతానని పేర్కొన్నారు. తనను ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా మల్లేష్‌గౌడ్ గత పదేళ్లుగా వెల్గటూర్ మండల ఆర్ ఎం పి అసోసియేషన్ అధ్యక్షుడిగా సేవలందించారు. ఇప్పుడు నూతన ఎండపెల్లి మండల ఆర్ ఎం పి ,పి ఎంపీ అసోసియేషన్‌కు తొలి అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మండల ఆర్.ఎం.పి ,పి.ఎం.పి లు పాల్గొన్నారు,



# కాలేశ్వరం వైఫల్యానికి కల్వకుంట్ల కుటుంబ అవినీతే కారణం

## - ఎమ్మెల్యే సంజయ్‌కు జువ్వాడి కృష్ణారావు సూటి ప్రశ్నలు

## - మీ కుటుంబం అవినీతిపై మాట్లాడకుండా.. మాపై విమర్శలెందుకు?



**కోరుట్ల, ఆగస్టు 23 ప్రజాజ్యోతి**

కాలేశ్వరం ప్రాజెక్టు నాసిరకంగా నిర్మించడానికి కల్వకుంట్ల కుటుంబం అవినీతే ప్రధాన కారణమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆరోపించారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేస్తున్న వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు.కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ, మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయిన నేపథ్యంలో నీటిని నిల్వ చేయడం ప్రమాదకరమని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చిందని పేర్కొన్నారు. అందువల్లే ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయడం లేదని అన్నారు.

**- కాలేశ్వరంపై మాట్లాడే ముందు మీ కుటుంబ పాత్రపై సమాధానం చెప్పండి**

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడటం చూస్తుంటే, ఆయన కుటుంబానికి సంబంధించిన ఆరోపణలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని కృష్ణారావు అన్నారు. ప్రాజెక్టులో కాంట్రాక్టులు, నాణ్యత, నిర్మాణ పనులపై పలు ఆరోపణలు ఉన్నాయని పేర్కొంటూ, బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు.నాసిరకం నిర్మాణం కారణంగానే కాలేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితికి చేరుకుందని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టు నిర్మాణంలో కాంక్రీట్ నాణ్యతపై వచ్చిన నివేదికలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.

**- ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రజలకు ఉపయోగపడుతోంది**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఎల్లంపల్లి శ్రీపాద సాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణకు, ముఖ్యంగా తాగునీటి అవసరాలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని కృష్ణారావు తెలిపారు. ప్రస్తుతం కూడా ఆ ప్రాజెక్టు ద్వారా విజయవంతంగా జలాలను పంపిస్తున్నామని అన్నారు.

**- కాంగ్రెస్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని కృష్ణారావు అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ, రైతులకు ఉచిత విద్యుత్‌తో పాటు అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందన్నారు.

**- ముఖ్యమంత్రిపై విమర్శలు మానుకోవాలి**

కాలేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని ఎత్తిపోసే అంశంపై ముఖ్యమంత్రిని విమర్శించడం మానుకోవాలని జువ్వాడి కృష్ణారావు ఎమ్మెల్యే సంజయ్‌ను కోరారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వాస్తవాలను మాట్లాడాలని సూచించారు.తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని, కాలేశ్వరం ప్రాజెక్టుపై ఏ వేదికలోనైనా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని జువ్వాడి కృష్ణారావు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, మసీద్ ముజ్బిత్, పిజర్ ఖయ్యూం, చుమ్మ హర్షత్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ మహిళల అభివృద్ధికి పెద్దపీట

## - 100% సబ్సిడీతో ఆర్థిక సాయం - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కొడిమ్యాల,ఆగస్ట్ 23,(ప్రజాజ్యోతి):**

మైనార్టీ మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఇందిరా మైనార్టీ మహిళా యోజన పథకం కింద మండల కేంద్రానికి చెందిన రేష్మ, షాబాన బేగంలకు 100 శాతం సబ్సిడీతో మంజూరైన రూ.50 వేల చెక్కులను ఆదివారం అందజేశారు. మైనార్టీ మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం జీవన్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోగురి భూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.